# జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

★ **కార్తికేయుడి దేవాలయాన్ని రెండో యుద్ధమల్లుడు నిర్మించారు.**

★ **పురుషార్థ సారం గ్రంథ రచయిత శివదేవయ్య.**

★ **సహజ పండితుడు అనే బిరుదున్న కవి పోతన.**

★ **తళ్లికోట యుద్ధం 1565 లో జరిగింది.**

★ **పురిటి సుంకం విధించిన కొండవీటిరెడ్డి రాజు రాచ వేమారెడ్డి.**

**1.** సింధూ నాగరికతకు చెందిన అతిపెద్ద డాక్‌యార్డ్ ఎక్కడ ఉంది?

ఎ) హరప్పా బి) లోథల్ సి) రంగపూర్ డి) రూపార్

**2.** సింధూ నాగరికతకు చెందిన తవ్వకాల్లో తామ్ర లోహంతో చేసిన బండి బొమ్మను ఏ ప్రాంతంలో కనుక్కున్నారు?

ఎ) రూపార్ బి) దైమాబాద్ సి) చన్హుదారో డి) లోథల్

**3.** ప్రాచీన భారతీయ వైద్యానికి (ఆయుర్వేదం) సంబంధించిన మూలాలు ఏ వేదంలో ఉన్నాయి?

ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం సి) సామవేదం డి) అధర్వణవేదం

**4.** హరప్పా సంస్కృతికి చెందిన మట్టితో చేసిన గుర్రం బొమ్మ కింది ఏ ప్రాంతంలో దొరికింది?

ఎ) లోథల్ బి) రూపార్ సి) హరప్పా డి) చన్హుదారో

**5.** వేదకాలం నాటి ప్రజాపతి ఎవరు?

ఎ) మత పెద్ద బి) కుటుంబానికి పెద్ద

సి) పచ్చిక బయళ్లపై అధికారి డి) గ్రామానికి పెద్ద

**6.** ఉపనిషత్తులకున్న మరో పేరు ఏమిటి?

ఎ) వేదాంతాలు బి) నిరుక్తకాలు సి) కల్ప డి) శిక్ష

**7.** తథాగతుడు, శాక్యముని అనేవి ఎవరి బిరుదులు?

ఎ) వర్ధమాన మహావీరుడు బి) గౌతమ బుద్ధుడు సి) కనిష్కుడు డి) ఉపగుప్తుడు

**8.** భారతదేశంపై మొదటిగా దండెత్తింది?

ఎ) అరబ్బులు బి) పారశీకులు సి) శకులు డి) కుషాణులు

**9.** శూన్యవాదాన్ని ఎవరు ప్రతిపాదించారు?

ఎ) ఆచార్య నాగార్జునుడు బి) మహావీరుడు సి) జీవకుడు డి) అశ్వఘోషుడు

**10.** కథా సరిత్సాగరం ఎవరి రచన?

ఎ) సోమదేవుడు బి) కౌటిల్యుడు సి) మనువు డి) హాలుడు

**11.** వాసుదేవ మతానికి ప్రధాన కేంద్రం ఏది?

ఎ) పాటలీపుత్రం బి) మధుర సి) కళింగ డి) అమరావతి

**12.** చంద్రగుప్తుడు తన చివరి రోజులను ఎక్కడ గడిపాడు?

ఎ) శ్రావణ బెళగొళ బి) మస్కి సి) నాగార్జునకొండ డి) అమరావతి

**13.** శాతవాహనుల రాజధాని ఏది?

ఎ) ధాన్యకటకం బి) నాగార్జునకొండ సి) విజయపురి డి) విజయవాడ



R-23-01-17

**14.** కనిష్కుడి ఆస్థానంలోని సుప్రసిద్ధ వైద్యుడు ఎవరు?

ఎ) శుశ్రుతుడు　బి) వాగ్భటుడు　సి) చరకుడు　డి) నాగసేనుడు

**15.** నాట్యదర్పణం గ్రంథ రచయిత ఎవరు?

ఎ) శూద్రకుడు　బి) రామచంద్రుడు　సి) కాళిదాసు　డి) రాజశేఖరుడు

**16.** గుప్త యుగానికి చెందిన తామ్ర విగ్రహం (81 అడుగుల ఎత్తు) ఎక్కడ ఉంది?

ఎ) నలందా　బి) ప్రయాగ　సి) మధుర　డి) ఢిల్లీ

**17.** రంజిత్ సింగ్‌కు బ్రిటిషర్లకు మధ్య అమృత్‌సర్ సంధి ఎప్పుడు జరిగింది?

ఎ) 1805　బి) 1808　సి) 1809　డి) 1811

**18.** బెంగాల్‌లో అతి ముఖ్యమైన ఫ్రెంచ్ స్థావరం ఏది?

ఎ) ఢాకా　బి) హుగ్లీ　సి) చందర్‌నగర్　డి) ముర్షిదాబాద్

**19.** భూమారాలోని శివాలయం, నాచ్నా కుతారాలోని పార్వతీ దేవాలయం ఏ కాలానికి చెందినవి?

ఎ) గుప్త　బి) చోళ　సి) శాతవాహన　డి) మౌర్య

**20.** షేర్‌షా సమాధి ఎక్కడ ఉంది?

ఎ) సికందర్　బి) ససారం　సి) లాహోర్　డి) ఆగ్రా

**21.** సిక్కుల పవిత్ర గ్రంథం ఆది గ్రంథ్‌ను రచించిన సిక్కు గురువు ఎవరు?

ఎ) గురు నానక　బి) గురు రామదాసు　సి) గురు అర్జున్‌సింగ్　డి) తేజ్ బహుదూర్ సింగ్

**22.** నరసాంబుధి తటాకం (చెరువు) ఏ కాలానికి చెందింది?

ఎ) విజయనగర　బి) కాకతీయ　సి) చోళ　డి) హొయసల

**23.** ప్రతాపరుద్ర యశోభూషణం ఎవరి రచన?

ఎ) జాయప సేనాని　బి) విద్యానాథుడు

సి) ప్రతాపరుద్రుడు　డి) పాల్కురికి సోమనాథుడు

**24.** అక్బర్ (1556-1605) అమోఘత్వ ప్రకటనను ఎప్పుడు జారీ చేశాడు?

ఎ) 1575　బి) 1570　సి) 1579　డి) 1580

**25.** బులంద్ దర్వాజాను అక్బర్ ఎక్కడ నిర్మించాడు?

ఎ) ఫతేపూర్ సిక్రీ　బి) ఢిల్లీ　సి) లాహోర్　డి) కాబూల్

**26.** సర్వేశ్వర శతకం ఎవరి రచన?

ఎ) యథావాక్కుల అన్నమయ్య　బి) శ్రీనాథుడు　సి) పోతన　డి) బద్దెన

**27.** భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టిన మొదటి మహిళ ఎవరు?

ఎ) దుర్గాబాయ్ దేశ్‌ముఖ్　బి) అనిబిసెంట్　సి) విజయలక్ష్మి పండిట్　డి) ఇందిరాగాంధీ

**28.** కన్నెగంటి హనుమంతు పాల్గొన్న ఉద్యమం ఏది?

ఎ) తెనాలి బాంబు కేసు ఉదంతం　బి) రంప విప్లవం

సి) పల్నాడు సత్యాగ్రహం　డి) మోప్లా తిరుగుబాటు

**29.** సరిహద్దు గాంధీ అని ఎవరిని పిలుస్తారు?

ఎ) ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్　బి) మౌలానా అబుల్ కలాం ఆజాద్

సి) జిన్నా　డి) మౌలానా అహమ్మద్ ఖాన్

**30.** సర్ థామస్‌రో ఎవరి కాలంలో మొగలుల ఆస్థానానికి వచ్చాడు?
ఎ) ఔరంగజేబ్ బి) జహంగీర్ సి) అక్బర్ డి) షాజహాన్

**31.** కుమారగిరి రెడ్డి ఆస్థాన నర్తకి ఎవరు?
ఎ) లకుమా దేవి బి) మాచల దేవి సి) ముద్దు పళని డి) చెల్లవ్వ

**32.** గదర్ పార్టీని లాలా హరదయాల్ ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1911 బి) 1913 సి) 1915 డి) 1914

**33.** స్వతంత్ర రాష్ట్రకూట రాజ్య స్థాపకుడు ఎవరు?
ఎ) గోవిందుడు బి) కృష్ణుడు సి) దంతిదుర్గుడు డి) ధ్రువుడు

**34.** అశోకుడి ఎన్నో శిలాశాసనం ఆంధ్రుల గురించి పేర్కొంటుంది?
ఎ) 5 వ శిలాశాసనం బి) 10 వ శిలాశాసనం
సి) 9 వ శిలాశాసనం డి) 13 వ శిలాశాసనం

**35.** నౌకా చిహ్నం ఉన్న నాణేలు వేయించిన శాతవాహన రాజు ఎవరు?
ఎ) మొదటి శాతకర్ణి బి) యజ్ఞశ్రీ శాతకర్ణి సి) హాలుడు డి) గుణాఢ్యుడు

**36.** తెలుగు భాషలో లభించిన మొదటి శాసనాలు ఏ రాజుల కాలానికి చెందినవి?
ఎ) కాకతీయులు బి) పల్లవులు సి) రేనాటి చోళులు డి) విజయనగర రాజులు

**37.** శాతవాహన రాజుల్లో గౌతమీపుత్ర శాతకర్ణి ఎన్నో చక్రవర్తి?
ఎ) 23 బి) 22 సి) 25 డి) 21

**38.** ఏ శాతవాహన రాజును బాణ మహాకవి త్రిసముద్రాధీశ్వరుడని పేర్కొన్నాడు?
ఎ) శివశ్రీ శాతకర్ణి బి) యజ్ఞశ్రీ శాతకర్ణి సి) రెండో పులోమావి డి) హాలుడు

**39.** కిందివాటిలో కాతంత్ర సంస్కృత వ్యాకరణం ఎవరి రచన?
ఎ) శర్వవర్మ బి) హాలుడు సి) నాగార్జునుడు డి) బాణుడు

**40.** శాతవాహనుల కాలంలో సార్థవాహులు అంటే ఎవరు?
ఎ) విదేశాలతో వ్యాపారం చేసేవారు బి) ప్రముఖ విద్వాంసులు
సి) దారిదోపిడి దొంగలు డి) పట్టణాల్లో వ్యాపారం చేసేవారు

**41.** మహా మేఘవాహన అనే బిరుదున్న రాజు ఎవరు?
ఎ) నహపాణుడు బి) అశోకుడు
సి) ఖారవేలుడు డి) యజ్ఞశ్రీ శాతకర్ణి

**42.** భారతదేశపు ఐన్‌స్టీన్, రెండో బుద్ధుడు అని ఎవరిని అంటారు?
ఎ) హాలుడు బి) నాగార్జునుడు సి) ఖారవేలుడు డి) గౌతమీ బాలశ్రీ

**43.** కాలకాసూరి ప్రబంధం ఏ మత గ్రంథం?
ఎ) సిక్కు మతం బి) బౌద్ధ మతం సి) జైన మతం డి) హిందూ మతం

**44.** పచ్చల సోమేశ్వరాలయం ఎక్కడ ఉంది?
ఎ) శ్రీశైలం బి) మంగళగిరి సి) పానగల్లు డి) ఆలంపూర్

**45.** ఆంధ్రాలో తొలి వితంతు పునర్వివాహం ఎప్పుడు జరిగింది?
ఎ) 1880 బి) 1885 సి) 1889 డి) 1881

www.eenadupratibha.net

**46.** ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని మొదట ఏ పట్టణంలో నెలకొల్పారు?

ఎ) విజయవాడ బి) గుంటూరు సి) కాకినాడ డి) విశాఖపట్టణం

**47.** ఇక్ష్వాకుల రాజధాని ఏది?

ఎ) అమరావతి బి) వేములవాడ సి) విజయపురి డి) వేంగి

**48.** మచిలీపట్నం జాతీయ కళాశాలను ఎప్పుడు స్థాపించారు?

ఎ) 1919 బి) 1905 సి) 1909 డి) 1907

**49.** ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు (1953) హైకోర్టును ఎక్కడ ఏర్పాటు చేశారు?

ఎ) కర్నూలు బి) విజయవాడ సి) గుంటూరు డి) విశాఖపట్టణం

**50.** కవి వృషభుడు అనే బిరుదున్న భట్ట వాముడు ఎవరి ఆస్థానంలో ఉండేవారు?

ఎ) విమలాదిత్యుడు బి) మొదటి చాళుక్య భీముడు

సి) రాజరాజ నరేంద్రుడు డి) రెండో శక్తివర్మ

**జవాబులు**

1-బి; 2-సి; 3-బి; 4-ఎ; 5-సి; 6-ఎ; 7-బి; 8-బి; 9-ఎ; 10-ఎ; 11-బి; 12-ఎ; 13-ఎ; 14-సి; 15-బి; 16-ఎ; 17-సి; 18-సి; 19-ఎ; 20-బి; 21-సి; 22-ఎ; 23-బి; 24-సి; 25-ఎ; 26-ఎ; 27-బి; 28-సి; 29-ఎ; 30-బి; 31-ఎ; 32-బి; 33-సి; 34-డి; 35-బి; 36-సి; 37-ఎ; 38-బి; 39-ఎ; 40-ఎ; 41-సి; 42-బి; 43-సి; 44-సి; 45-డి; 46-ఎ; 47-సి; 48-బి; 49-సి; 50-బి.

**- సి. రామాంజులు**

www.eenadupratibha.net
www.eenadupratibha.net